అక్షరతూణీరం

నవల కలకలం - - - - కథ కలవర -

జ్ఞానులూ, వృద్ధులూ నవలలకీ కథలకీ పడిపోయింది అప్రయత్నంగానైనా, నవలాకారుడు జీవిత వాస్తవానికి సలాముచెయ్యక తప్పదు జీవిత సత్యమునే మత్యపుచిన్నను అతి సులువుగా పట్టుకోగల నవల నవల. కాబట్టి నవలను మించిన ప్రజాతంత్ర సాహిత్యప్రక్రియ మరొకటి లేదు

నవలకు కథ బిడ్డకాదుగాని కిడ్నోట్టు తిమ్మడు, వయస్సులో అన్న దమ్ములకు, తండ్రి కొడుకుల కున్నంత అంతరం ఉంది జేమాచుట్టిలో నవల మహాకావ్యమైతే, కథ వామనమూర్తి ఆ ఇద్దరినీ రుచిచేసుకొనే పద్ధతికూడ భిన్నమైది ఒకటి ఏనుగూ, పరొకటి గుర్రమా జ సకీర్ణమూ, ఘటనా సహస్రమూ, బహిరంతర స్వరూప సర్వస్వమూ ప్రతిబింబించగల నవలలోనానికి చిట్టినిలుల ఏకఘటనానో, ఏకపాత్రనో ముఖ్యంగా అక్రమించిన కథ నవలా సముద్రానికి ఒక నది కాకపోతే, దేశ ఆశి ఒక పెద్ద సాధన చేస్తేనేగాని, చేతబడిన సిద్ధి

ప్రభవ ప్రపంచయుద్ధం తర్వాత, నవ్యసాహిత్యం ఉద్యమరూపంధరించి, కళాశిల్పరూపైపుకు కొత్త పుంతలు తొక్కింది శాస్త్రసాహిత్యయుగంలో ఒక ముఖ్యలక్షణమైన భూతశాల ప్రశస్తి, అడివి బాపిరాజుచేత చారిత్రక నవలలు, కథలు రాయించింది కథాన్ని మెప్పూపుతో తప్పుగా దర్శించి, అందమైన ఈ అబద్ధాలను గొప్పదేసి, సత్యానికి కల్పనను సంధించిన ఈ చారిత్రక వైఖరి, బంకించంద్రఛటర్జీ భారత సాహిత్యానికి పెట్టిన భిక్ష, భారత సమాజానికి విధించిన శిక్ష ఆంధ్రప్రదేశ్ లో గ్రంథమాలవారి బంకిం అనువాద ప్రచురణ, నవలా సృజనాశక్తికి పెడదారులు పట్టించాయి కథాంశాలుండల, దుర్గేశనందిని, విమర్శకుడు, సీతారాము వంటి నవలలు గొప్పవే కథచుట్టు, గొప్పని మాటా అయితేనేమి, జాతికి ముప్పుచేసుకుంటలో కర్లు మొలిచాయి; పొదాలు పెనక్కు తిరిగిపోయి స్వర్ణయుగం భూతశాల గర్భదరిద్రమైనదుంచిపోయి మాత్రమ్యాస్థానం గుంచి యువనదత్త, విజయనగర సామ్రాజ్యం ఘనత గురించి హీరుచిందు, మహారాష్ట్ర రాజ్యోద్యమం గురించి మహారాష్ట్ర జీవన ప్రభాతం, ఇంకా రాజపుత్రులు, మొగలాయీ పాడుపాలు, కాకతీయుల, పేంగి చాళుక్యుల, హైహయులు, మాధవవర్మాదులూ నవలా స్వభావాన్ని కాసించారు. నోరి నరసింహశాస్త్రి వంటి నవలా కారులు, దెబ్బలు తిని తిని పగిలిపోయిన ఈ ఘనకాండుండి ఇంకా నీరస ధమధమారవాలను సృష్టిస్తున్నారు రాయణ రెడ్డి బోటి రచయితలుకూడా రెడ్డి రాజులనూ, విజయనగర రాయలనూ కీరణు జేడం కొంటున్నారు ఒకప్పుడు ఈ ధోణి, జాతిగుండెలలో స్వాభిమానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని తట్టిలేపింది జాతీయోద్యమానికి పూనిందింది అయితే ఒకజాటి ఔషధం ఇంకోజాటి విషమని మరువకూడదు నిర్భర యవ్వన విజృంభణ పాలైన జాతియొక్క పురోగతిని, దాని చినజాటి తప్పటడుగులే నిర్ణయించవు జాతీరణౌషధాలద్వారా యవ్వనాన్ని చొప్పించేందుకు జాతి వృద్ధాప్యాన్ని బడలేదు

కావ్యపీఠిలో శేషతనాన్ని అభిమానించే రోజులలోకూడా, విశ్వసాధ సత్యిన రాయణ నవలలు సాంఘిక ప్రగతిని ఆనాట్టులై నిలబడ్డాయి పూర్వప్రశస్తి ఒక వరాన్వేషణ నందుకొంది కథమే విశ్వసాధకు మతిమైంది కులం బలమైంది నోటిని నిన్న దండించబూనుకొంది కథనదరులు, కథాచార్లూ ఈనాటి గ్రామాలమీద దండెత్తాయి పొట్టేలు పందేలు మాన్యాలై, సత్యాగ్రహ పరుగులు కలవంచుకొన్నాయి జేవదానీవ్యవస్థ ఆకర్షణతంకాపడ మటుంచి, అవసరమని పించింది తర్కం విజ్ఞానాన్ని ఓడించింది పరతత్వం భోతికాన్ని ఓటుకొట్టింది కానైతే, పురాణాలకొండలను త్రవ్వకూడా, నిజం ఎలా కను బయల్పరచజాలని విశ్వసాధను చూస్తుంటే, జాలీ, బాధా, మెప్పూ, ఏకకింపూ కలుగుతాయి. వేలూరి శివరామశాస్త్రి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, ఇద్దరూ వైదికపుటుంబాలవారు, అక్రహార జీవిత వైఖరులనూ స్పృశించినా, ఒక్కరుకూడా విశ్వసాధ తీవ్రతను చూపలేదు కనుమరుగౌతున్న ఒక జీవితధోరణికి నీలైనంత నిండైన ప్రతిరూపాన్ని సూత్రమే కల్పించబూనారు కాని, సమకాలీనత శ్రీపాద రచనలకు లక్షణమైంతేగా, వేలూరి రచనలకు శాలేదు వేలూరిది లోతు, శ్రీపాదది ఒత్తు వేలూరిలో కులాభిజాత్యం స్పష్టంగా కనిపిస్తుంది శ్రీపాద తేలికగానైనా అపహాసిస్తున్నాడు వైఖరిలోకూడా, కథలూ

శ్రీ తాడేపల్లి శ్రీరాములుగారు ఆంధ్రబ్యాంకు మేనేజింగ్ డైరెక్టరు పదవినుండి విరమిస్తున్న సందర్భంలో విజయవాడలో జరిగిన వీడ్కోలుసభలో, వారికి సువర్ణ రజతాలతో తయారుచేయబడిన షీల్డును బ్యాంకుసిబ్బంది బహూకరించారు

రాంబాణం, క్రేపుపిల్లు తొడుగులో జాగ్రత్త చిచ్చరపిడుగు, టి వి శంకరంతోటతో కటుంబరావు! పైగా అప్పటికే, లోకం మొఖం మొత్తి, అక్కడ కాలు మందగించి, ఈ దుర్జాతిసాహిత్యము కెళ్ళు వంగిపోయింది

వీరవళ్ళు? టాల్‌స్టాయ్, గోర్కీ, తుర్గెనీవ్, చుపాసాంజోలా, టాగోర్, ప్రేమచంద్, జ జేశచల్లు! తెలుగుగడ్డలో రూపాలు మార్చుకొన్నారా ఏమిటి? జేమాభాగాలు సడలి కీళ్ళుఊడి ఒక్కు విడిపోతున్నది పిడుగులు పలికిన నోళ్లు బోసిపడుతున్నై, రాగా లాలాపించిన అధరాలు మూలగుతున్నై ఏం కారణం? రూపాయిల దాసుణ పీడనకు లోబడి, అసహజమైన అనువాద పేగానికి చెరబడి, శిథిలాంగులౌతున్నారు ప్రచురణకర్తకు వేలమీద తీపి, అనువాదకుడికి నూటిమీద భక్తి ప్రతిబక్తీలో ఒక చిన్న గ్రబ్బ్‌స్ట్రీట్ రచయిత చివరికి పెన్నా-పి-లైర్ అనువాద సాహిత్య గురువేది కసాయి దుకాణమైంది కర్ణాట కిరాటకీచకులు విశ్వకాదరు పీడిస్తున్నారు సీరం సుభద్రయాంబ, కాటూరి వెంకటేశ్వరరావు, చక్రపాణి, నూరి, పిచ్చేశ్వరావు, పురిపండా అప్పలస్వామి వంటి అనువర్తుల జేళ్లేనా ఇది? ఉమార్ ఖయామ్, గాలిబ్‌ల భావాలను పలకగలిగిన భాగ్యశాలి ఇది! ఫరబాలేదు చక్కటి తెలుగు శైలి ఓ మోస్తరు ఇటువంటి సమీక్షలతో పత్రికలు ఆత్మద్రోహం చేసుకొంటున్నాయి

వాస్తవవాద సాహిత్యం తెలుగులో పిల్లకాలువ ఉన్నవ లక్ష్మీనారాయణగారి మాలపల్లి, ముందూ వెనుకా చిటి పొట్టి గుట్టలుకూడా లేని సమతలాన ఒక ఉత్తుంగ గిరిశృంగం! గురజాడ కథలు పూర్వుల గొప్పకు నిదర్శనంగా పనికివస్తాయి చిలకమర్తి నవలలు పెద్దప్రహసనాలు గతం, సతం, శృంగారం, విశారం, శేరం, అనువాదం పెచ్చుమీరిన తెలుగులో జీవితసత్యం కథలకూ నవలలకూ ఎక్కువమేత పెట్టలేదు మధ్యమవర్గ జీవితపరిధిలోనే తన వాస్తవవాద నవలాకథాసాహిత్యమైనా తిరగాడుతూవుంది పుట్టుకలో పెరుగుదలలో మన రచయితలను కట్టివేసిన సుంజలు గట్టిని, వారిమెడలకు వేసిన పలుపుతాళ్ళు పొట్టిని దూరముగా నడవలేరు, వింతలూ చూడలేరు పెళ్ళిపీటల వద్దకర్మాంతాలలో, ప్రణయకాండలో, కృతజ్ఞతాలలో, పాడినపాటలే పాడుతున్నారు

ఎండలు నిగిడి కాచేవోటు తెలిసీ తెలియని శాలంసీసంవురికి కరుగుతున్న వేడిపట్టుకు కర్చు ప్రయాణిస్తాయేమోగాని, కాళ్ళు సమ్మెచేస్తాయి శరీరశక్తు పరిశ్రమలను మేపేవోటు మనుబక్తి రచయితలకుసూడా ఊపిరాడకుండా

ఈ మితిలోనైనా వాస్తవవాద (మిగతా 6 వ పేజీలో)

గ్రంథస్వీకారం

శంకర్స్ బాలల చిత్రకళ సంచిక

శంకర్స్ బాలల చిత్రకళ సంచిక (శంకర్స్ చిల్డ్రెన్స్ ఆర్ట్ బుక్ 1961) మా కార్యాలయానికి చేరింది పుటల సంఖ్య 240 వెల రు 5-చిరునామా శంకర్స్ పిక్ల, ఓడియన్ బిల్డింగ్, ఎన్నాట్ ప్లేస్, న్యూఢిల్లీ

రాజాజీ మహాభారతం

(పద్యకావ్యం)

మూలం శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి, అనువాదం "శ్రీ వాత్సవ", ప్రకాశకులు వ్యాస ప్రచురణాలయం, 12, తంబుచెట్టి వీధి, మద్రాసు 1 పుటల సంఖ్య 491 వెల రు 5

రాజాజీ రామాయణం

(రచనకావ్యం)

మూలం శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి అనువాదం శ్రీకె శ్రీనివాసాచార్యులు ప్రకాశకులు వ్యాస ప్రచురణాలయం, 12, తంబుచెట్టి వీధి, మద్రాసు-1, పుటలసంఖ్య 490, వెల రు 5

గుంటూరుజిల్లా డైరెక్టరీ

[మొదటి భాగం]

సంపాదకులు శ్రీ పి వి ప్రసాదరావు, శ్రీ వెంకటేశ్వర గ్రంథమాల ప్రచురణ, వెల రు 8 ఆ, ముద్రణ పంగాల్ప్రింటింగ్, గుంటూరు

చీకటిలో చీలికలు

(నవల)

రచన శ్రీ గొల్లపూడి మారుతీరావు, పుటల సంఖ్య 498, వెల రు 8 ఆ, ప్రతులకు నవోదయ పబ్లిషర్సు, విజయవాడ-2

శిల్పకళ

రచన శ్రీ జొన్న విశ్వేంద్రదేవ్, పుటలసంఖ్య 112, వెల రు 1-50 ప్రతులకు నీ ప్రచురణాలయం, అంగలూరు (పోస్టు), కృష్ణాజిల్లా

అంతరిక్షానికి బాట

(3 వ పేజీ తరువాయి)

కనిపెట్టారు

ఆ ప్రయాణపు టెలివిజన్ చిత్రం కూడామాకు చూపబడింది ఆ కుక్కలు రెండూ భూమివంక భయంగా చూస్తున్నాయి పెద్దపెద్ద చర్మపుళ్ళు బిగుసుకుపోవడం చెవులుమూసుకుపోవడం ఉద్రేకంతో నాలిని కట్టివేసి వుంచి చోట్ల తిరిగేవి వేగోత్కర్షణ ఎక్కువయ్యేకొద్దీ గురుత్వాకర్షణవల్ల అవి కిందకు గుంజబడుతు దేవి స్ట్రెల్కా యీ ఆకర్షణను ఎదుర్కొనడానికి ప్రయత్నించేది గురికొంతసేపటికి ఆ కుక్కలకు కదలిక లేకుండాపోయింది ఇంతలో రోదసీనౌక దాని కక్ష్యలోకి అడుగు పెట్టింది వేగోత్కర్షణా భారపు నీతి దాటిన తరవాత భారరాహిత్య స్థితి ఏర్పడింది. ఆ కుక్కలు గాలిలో తేలసాగాయి తలలూ, కాళ్ళూ, పంజాలూ చైతన్య విహీన మైట్టుగా కనపిస్తున్నాయి పళ్ళి వాటికి చైతన్య స్థితి రాగానే బెల్కా కోపంతో మొరగ మొదలు పెట్టింది త్వరలో అవి గురుత్వాకర్షణా రాహిత్య పరిస్థితికి అలవాటుపడి, స్వయంగాలలో ఎకరణం ద్వారా ఆహారాన్ని తీసుకొన మొదలు పెట్టాయి

ఇదంతా మాకు యెంతో ఆసక్తి దాయకమనిపించింది మేము వాటిని గురించి ఆలోచించి, దీర్ఘంగా చర్చించాము అది మాకు ఒక విధమైన ఆత్మవిశ్వాసాన్ని కలిగించాయి కూడా కేవలం ఇంతవరకూ ఊహే మా తంగా వున్న అంశాలను యీ సంఘటనతో క్రియారూపేణా చూడగలిగాము అనుభవానికి మించిన అధ్యాపకుడు లేడంటారు స్టెల్కా, బెల్కా ఎక్కువ పరీక్షితులను ఆరోగ్యవంతులూ, సంతోషితులూ, ఒక ప్రయోజనం కోసం పాటుపడే ఉత్సాహవంతులూ ఎదుర్కొన గలుగుతారని మాకు నమ్మకమైంది

భారరాహిత్య స్థితిని గురించి మరికొంత తెలుసుకోవాలని మేము అభిలాష పడ్డాము జేగంగా హాయ్యోజెట్ విమానంలో గురుత్వాకర్షణ లేకుండా స్థాయిని మేము అందుకొన్నాము మధ్యద్గామి (సెంట్రిఫ్యూగల్), మధ్యగామి (సెంట్రిపెటల్) శక్తులను సంతులనాత్మక స్థాయిన వుంచి, భారరాహిత్య స్థితి ఏ విధంగా వుంటుందో తెలుసుకున్నాము గురుత్వాకర్షణారాహిత్య స్థితిని దాదాపు ఒక నిముషంపాటు అనుభవించి చూచాము ఈ స్థితి - అడియో సమాచార ప్రసారాలను కొనసాగించటానికిగానీ, చదవటానికి, చూడటానికి, తినటానికి, త్రాగటానికి గానీ ఆటంకం కాదని తెలుసుకున్నాము పలుమాట్లు భారరాహిత్య స్థితికి గురి అయినప్పటికీ, పనిచేసే శక్తి దెబ్బతిందన్న ఒక అభిప్రాయానికివచ్చి మేము ఆ విషయాన్ని మా శిక్షకుడికి చెప్పాము ఆయన యిలా అన్నారు)

"ఊహించుకొని మీరు ఏ నిర్ణయానికైనా రావచ్చునుగానీ, ఒక విషయాన్ని ధృవీకరించి చెప్పాలంటే మాత్రం, ఒక ప్రత్యక్షానిదర్శనవుండాలి ఈ భారరాహిత్య స్థితిని గురించి అంతరిక్షంలో ప్రయోగం జరిపిన తరవాతనే నిర్ధారణగా చెప్పగలుగుతాం"

అంతరిక్ష యాత్రాశిక్షణ పొందిన వ్యక్తులుశారీరాలు, వివిధ పరిస్థితులకు తట్టుకొనగలుగుతాయో లేదో రకరకాలుగా పరీక్షించబడ్డాయి మధ్యద్గామి యంత్రాలలో పెట్టి ఎగురవేసి, వివిధ ఒత్తిడుల ప్రభావం మామీద ఏవిధంగా వుంటుందో గమనించారు మళ్ళీ చాలాకాలం కేబిన్లలోనికి ప్రవేశించి కోరాలలోఉంచిబూడా పరీక్షించారు మా నరాలపాటవం, దైహిక పాటవం, ప్రపరచానికిమూర్తిమైకరిన్న కోశంలో కొన్ని రోజుల పాటు మేము ఉండవలసి వచ్చినప్పుడు ఏ విధంగా ఉండేదీ తెలుసుకొనటానికి మళ్ళీ ఒక "పరిబంధిత కోశం"లో వుంచి విడివిడిగా పరీక్షలు చేశారు అక్కడ మాదే ఒక ప్రపంచం కోశంలో ఒంటరిగా ఉండాలి ఏ చప్పుడూ వినిపించదు మాకుయింకొగొంతువినిపించదు అప్పుడప్పుడూ రేడియోప్రసార సాధనాలద్వారా మా సమాచారాన్ని బయటకు అందజేస్తుండాని నువ్వు పంపిన సమాచారం అందిందో లేదో కూడా తెలియదు

ఆ పరిస్థితిలో నువ్వు ఎట్లా వున్నదీ ఇంకొకరికి తెలియదు ఎవ్వరూ నీకు సహాయపడలేరు నీ లోకమే నీది, ఎటువంటి అవసర పరిస్థితిలోనైనా నీ శక్తి సామర్థ్యాలమీద నువ్వు ఆధారపడవలసిందే

ఈ విధంగా ఒక కోశంలో ఒంటరిగా వుండటమంటే, అది ఎంతో కష్టమైన విషయం కాగా అట్లా ఎంతసేపు ఆ కోశంలో వుండవలసివస్తుందో కూడా మా కేమీ తెలియదు కొన్ని గంటలే వుండాలో, ఒక పగలు, ఒక రాత్రే వుండాలో, కొన్ని రోజుల పాటు వుండాలో మాకు తెలియదు కాని అట్లా వుండటం ఎంతో ప్రధానమైన విషయమని మాత్రం మాకు తెలుసు అంతరిక్షంలోకి వెళ్ళినప్పుడు ఏమైనా జరగవచ్చు భూతలం మీద ప్రజలతో సంబంధం తప్పిపోవచ్చు అటువంటప్పుడు అంతరిక్ష నౌకా చోదకుడు ఒంటరిగా ఆ పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది రోదసీనౌకా చోదకుడు మానసికంగా అటువంటి పరిస్థితికి సన్నద్ధమై వుండాలి. ఎటువంటి ప్రమాదాన్నైనా తట్టుకొనగలిగే టట్టుండాలి చోదకుడు అతనికి మంచి నరాల పటుత్వం, పుష్టి వుండాలి

ఒంటరిగా ఉన్నప్పుడు తరచు ఎవరైనా గడిచిపోయిన విషయాలను తలపోసుకొని జీవితాన్ని గురించి ఆలోచించుకుంటారు కానీ నేను ఒంటరిగా కోశంలో ఉన్నప్పుడు అంతరిక్ష యాత్రకు పంపిస్తయితే నేను ఏం చేస్తానో అన్న విషయాన్ని గురించే ఆలోచించాను ఒంటరిగా కూర్చొని, బహిర ప్రపంచంతో నా జీవితమైన సంబంధమూ లేదన్నట్లు, అంతరిక్ష నౌకను గురించే ఆలోచించాను కళ్ళు మూసుకుని నేను ఖండఖండాలను, మహాసముద్రాలనుదాటిపోతున్నట్లుగా భావించుకున్నాను పగలు పోయి రాత్రి రావటం, దిగువనున్న జగరాల దీపాలు మొదలైనవాటిని మనోఫలకం మీదికి తెచ్చుకున్నాను ఇంతకు ముందు పెన్నడూ నేను విదేశాలకు వెళ్ళకపోయినప్పటికీ పెకింగ్, లండన్, రోమ్, పారిస్ నగరాల మీదుగా, మాస్కోతెస్కు మీదుగా వెళ్లుతున్నట్లు ఊహించుకున్నాను

దీనివల్ల నేను కొంతవరకు ఆ ఒంటరితనపు ఒత్తిడిని తట్టుకొన గలిగాను కొన్ని వేళల నేను నిశ్శబ్దంగా వుండి ఆలోచించుకుంటుండే వాణ్ణి. గత విషయాలను స్మృతికి తెచ్చుకు టూ ఏకాగ్రతతో ఆ నిశ్శబ్ద వాతావరణంలో ఆలోచించుకుంటుంటే ఒక విధమైన సృజనాత్మకోత్సాహంతో కొంతకాలం గడచిపోయేది

నేను ఆ కోశంలోంచి బయటికి వచ్చేసరికి మా పరీక్షకులు ఆశ్చర్యపడుతుండేవారు. కోశంలో ఎంతకాలం వుండవలసి వస్తుందో తెలియకుండానే ఇంతసేపూ నేను, ఇట్లా ప్రశాంతంగా మనో స్థయిర్యాన్ని కోల్పోకుండా ఎట్లా ఉండగలిగానో అని వాళ్ళు తెల్లబోయేవారు

"పరిబంధిత కోశ" పరీక్షలలో, ఉష్ణకోశపు మధ్యద్గామికోశపు, కంపనాపీత పరీక్షలలో నిలిచినవాళ్లు మాత్రమే ఎన్నకోబడ్డారు తుదిపరీక్షలను అందరూ ఒకే విధంగా తట్టుకొనలేకపోయారు కూడా మొదటి అంతరిక్ష యాత్రకు పనికివచ్చే వాళ్ళసంఖ్య తగ్గసాగింది ఇంతకూ కారణాలన్నిచ్చిందని ఒక్కటే

మాస్కితోగొరస్కు ఇనుము, ఉక్కు పరిశ్రమలో ఒక కేంద్రమైన కోలింగ్ మిల్ నిర్మాణం పూర్తయింది ప్రపంచ మంతటిలోకీ పెద్దదైన క్రిహోయ్ రోగ్ బ్లాస్టు ఫర్నేస్ పని చెయ్యా మొదలు పెట్టింది. తెమిర్-తౌ ఇనుము, ఉక్కు పరిశ్రమ కోక్ ఓవెన్ బ్యాటరీల నిర్మాణపు ప్రథమశ్రేణి పూర్తి చెయ్యబడ్డది బాల్‌కాష్ లోహ పరిశ్రమకు చెందిన సైక్లోన్ ఫర్నేస్ కూడా పని ప్రారంభించింది

ఆ రోజులలో నాకు మా తోటి వైమానికులందరి ఆశీర్వాదాలు వస్తుండేవి మా జేజే సాయంధ బలాల్లో పెద్ద ఎత్తున తగ్గింపు ప్రవేశపెట్టబడినందువల్ల వాళ్ళు సైన్యంలోనుంచి పంపివెయ్యబడినట్టు ఆ లేఖలలో రాస్తుండేవారు. తాము కొత్తగా చేరిన మిల్లులు, పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, వ్యవసాయక్షేత్రాల గురించి, ఆ ప్రాంత పరిస్థితుల గురించి వాళ్ళు తమ లేఖలలో రాస్తుండేవారు. బోరిస్ వైడ్రాలోవిచ్ ఒడోవిచ్ దగ్గరనుంచికూడా నా కో ఉత్తరం వచ్చింది ఇప్పుడు వొడొవిచ్ కటుంబీకులు ఒకప్పుడు కాన్‌స్టాంటిన్ ట్సియోల్కోవస్కీ అధ్యాపకుడుగా పనిచేసిన కలుగా పట్టణంలో వుంటున్నారు వాళ్ళమ్మాయి ఇరినా పెద్దదయిందనీ, నన్ను అప్పుడప్పుడూ అడుగుతుంటుందనీ రాశారు నేనూ, జాల్యా మాలేసా గడుస్తున్నదనీ, తొందరలో దానికి తమ్ముడో, చెల్లెలో పుట్టబోతున్నదనీ రాశాము

1960 డిసెంబర్ 1వ మా మూడవ రోదసీ నౌక పోచ్లాక్కా, ముస్కా అన్న కుక్కలతో ఎగురవెయ్యబడింది. ఈ నౌకలో మరికొన్ని చిన్న చిన్న జంతువులు, కూర్మక్రిములు, మొక్కలు మొదలైనవి పెట్టబడ్డాయి మానవుడి అంతరిక్ష యాత్రకు కొనసాగించటానికి ఉద్దేశించబడిన పరిశోధనాత్మక కార్యక్రమం నిర్విరోధంగా కొనసాగించబడ్డది ఈ రోదసీ నౌకా యాత్రవల్ల యీ దృష్ట్యా మాకు మరికొంతవిలువైన సమాచారం లభించింది అయినా అనుకున్న ప్రకారం ప్రతికూలరగలేదు ఆ రోదసీ నౌక దిగేటప్పుడు అది నిర్దేశిత మార్గాన్ని ప్రయాణించనందువల్ల భిన్నాభిన్నమై పోయింది ఈ నౌక సరిగా దిగలేదన్నవార్త మా మనస్సులమీద దుష్పరిణామాలను కలిగిస్తుంటేమోనని కొంతమంది ప్రవీణులు భయపడ్డారు. కానీ మేము ఏదో యీ మాటు అట్లా జరిగిందనిమాత్రం అనుకొన్నాము తీరా ఒక్కొక్కప్పుడు మనం అనుకున్న దానికంటేఎంతో క్లిష్టంగా వుంటుంది. ఆ రెండుకుక్కలూ చనిపోయినందుకూ ఇంత ఖర్చుపెట్టి తయారు చెయ్యబడిన అనాధ్యంసమైపోయినందుకూ మేము ఎంతో విచారించాము విశా ఇంతటి మహత్కార్యానికి పూనుకున్నప్పుడు కొన్ని అవసరపుఖర్చులు అనుకోకుండా రావటంకూడా సహజమే

(సశేషం)

చిత్రసంగీతం

శ్రీ కోడవటిగంటి కుటుంబరావు

చిన్న కథలూ, నవలలూ, ఇతర వ్యాసాలూ రాసే వారికి ఆర్థికంగా జరుగుబాటుఉండే దేశాలలో రచయితలను తయారుచేయటానికి బోధనా సంస్థలున్నాయి తెలుగు రచయితలు తయారుకావటానికి అటువంటి అవకాశంలేదు మంచి కథకులూ, నవలా రచయితలూ రావడానికి ప్రత్యేక శిక్షణ ఉండాలన్న నియమం ఏమీలేదు కాని యువ రచయితలు ఎంతో శ్రద్ధాసక్తులతో కథలూ, నవలలూ రాయటమూ, వాటిలోఉండే లోపాలు వారికే తెలియకపోవటమూ జరుగుతున్నది వాటిని ఏ పత్రికవాళ్లో అచ్చువేస్తే రచయితకు తన లోపాలను తెలుసుకోవాలని ఉండదు. పత్రికవాళ్లు తిరిగి పంపేసినా ఎందుకు తిరిగి పంపారో రచయిత తెలుసుకోలేడు

నా దేశమిదాక రచనలు చాలా తప్పిపంపటం జరిగింది కొద్దిమంది రచయితలే కారణం చెప్పమని రాశారు కాని రోజూ డజన్లకొద్దీ కథలు తిరగగొట్టేవాడు ప్రతి కథలోనూ యేమేమి లోపం ఉన్నదీ తెలపటం పాధ్యంకాదు అందుచేత పత్రికలు నిర్వహించేవాళ్ళు కొత్త కథకులకు ఏమంత తోడ్పడలేదు

దీనికితోడు ఈనాడు పత్రికా నిర్వహణలో చాలా చిత్రమైన పరిణామాలు కనిపిస్తున్నాయి. యిప్పుడు కొన్ని పత్రికలదృష్టి కేవలం సర్క్యులేషన్ మీదనే ఉన్నది వీటిని ఎడిట్ చేసే వాళ్ళకు కామందుగారు "పాలిసీ" మారినట్లు చెప్తారు "ఏరచయిత కథ అయినా మరీ బాగున్నట్టు కనబడరూ చెబితే అతని కథలు కొన్ని మాసాలదాకా వెయ్యకండి", అని పెట్టుబడిదారు ఎడిటరుతో చెప్పవచ్చు ఎందుకంటే వ్యాపార రీత్యా పత్రిక కాంతి రచయితమీద పడవచ్చుగాని రచయిత కాంతి పత్రికపైపడి అది ప్రకాశించటం జరగరాదు

అదే విధంగా పత్రిక ప్రాయోజకుడు తన పత్రికలో "అబ్బాయి-అమ్మాయి" కథలే వెయ్యమనీ, ఆనంద మయంగా ఉండే కథలే వెయ్యమనీ ఎడిటరును ఆజ్ఞాపించవచ్చు మాస్ సర్క్యులేషన్ కథ ఇటువంటివిషయాలు అవసరం వాటిలో జర్నలిస్టు సాహిత్యానికి మాత్రమే స్థానం ఉంటుంది

కథకులూ, నవలా కారులూ కాకలిగిన వారికోసం కొందరు పోత్సాహితులు వ్యాసాలు రాశారు, పుస్తకాలు కూడా ప్రచురించారు ఇవి అంత ఉపయోగంగా ఉంటాయని తోచదు వాటిలో ఎక్కువగా, "ఒకే పైజాలకు కత్తిరించిన కాగితాలు తీసుకోండి. అవసరమైతే రూళ్ళు కాగితాలు తీసుకోండి పంక్తులు ఎడమెడంగా ఉండాలి కథ రాయటానికి కాగితాలే గాక కలంకూడా అవసరం రాయబోయేముందు పాలీ శుభ్రం చేసుకోవాలి." ఈధోరణి ఉంటుంది పాత్ర గురించీ, సన్నివేశ కల్పన గురించీ స్థూలంగా అందరికీ తెలిసిన విషయాలే చెబుతారు ఈ రకం పుస్తకాల్లు నియమాలు తెలుసుకోవడం కన్నా వాటిని ఎంతవరకు పాటించాలో తెలుసుకోవటమే కొత్త రచయితలకు ఎక్కువ కష్టం

పత్రికలలో వెలువడే విమర్శలు కూడా రచయితలకు కొంతవరకు లాభిస్తాయి అయితే విమర్శలు అచ్చయిన పుస్తకాలకు సంబంధించి వుంటాయి కొత్తరచయితల విమర్శమాత్రమే చదివి పుస్తకం చదవకపోనిచ్చు రెండుపత్రికలలోని రెండువిమర్శలు రెండురకాలుగా ఉండవచ్చు అందుచేత గ్రంథ విమర్శల కిక్కిలకూడా కొత్తరచయితలకు ఆటేంద్వదే అవకాశంలేదు

యువరచయితలకు ఆరంభదశలో కాకలసినది ఈరకం సహాయంకాదు వాళ్ళ తొలిరచనలను విపులంగా విమర్శించే దక్షత గల కళాకుళు వాళ్ళకి అవసరం అదశలో ప్రధానమయిన లోపాలు సరిదిద్దుకుంటే రచయిత తన కళ్ళ మీద ఎగరగలుగుతాడు రచనలు పత్రికలలో అచ్చుపడటం గాని, పుస్తక రూపంలో వెలువడటం గాని రచనకు ప్రమాణంకాదు ఆ దశ దాటేసరికి రచయితకు కొన్ని లోపాలు శాశ్వతమే అయిపోయే ఉంటాయి అని మరువు ఈనాడు ఇన్నివేల కథలూ, వందల పుస్తకాలూ అచ్చవుతున్నప్పటికీ చెయ్య తిరిగిన రచయితల సంఖ్య తక్కువగానే ఉన్నది ఇది అని కార్యం కాదు గొప్ప రచనలు వచ్చేటట్టు చెయ్యటం ఎవరితరమూ కాదు గాని నిర్దుష్టంగా, ప్రతిభతో రచించే శక్తి చాలామందికి లభ్యమయ్యే దానికి మార్గాలే లేకుండా ఉన్నాయి

ఈనాడు వెలువడేరచనలలో భాషా, భావ ప్రకటనకూడా సరిగాఉండటం లేదు ఈ లోపాన్ని ఎవరూ సరిదిద్దలేరు అని కలతనూ, కాగితమూలాగా రచయిత అదివరకే సంపాదించుకుని ఉండాలి చాలామంది యువకులు బరువుగా ఉంటాయనో, అలంకారంగా ఉంటాయనో చిన్నమాటలు సరిపోయేచోట పెద్దమాటలు వాడతారు. ఇటువంటి లోపాన్ని సరిదిద్దవచ్చు కొందరు ఇంగ్లీషు భాష ప్రకటనను మక్కికి మక్కీగా తర్జుమా చేస్తారు "మొఎలి కన్నీళ్ళు", "పగటి కలలు" లాటివి కొన్ని తెలుగు జాతీయత సంపాదించుకున్నాయి గాని, మరికొన్ని అన్నంలో రాళ్ళలాగా చాలా బాధపెడతాయి

పాత్రలను సృష్టించి పోషించటం గానూ, వన్నె చేరుతూ అభివృద్ధిచెయ్యటంలోనూ కొత్తరచయితలు "అశాజ్ఞానికి" గురి అయ్యే అవకాశం వుంది. ఈ "అజ్ఞానాన్ని" సరిదిద్దవచ్చు

అన్నిటికన్నా ఈనాడు కథాసాహిత్యంలో అత్యవసరంగా కావలసినది వస్తువైవిధ్యం అందరూ ఒకేరకం కథావస్తువు తీసుకుని రాసేటట్టయితే కొద్దిమంది కథకులు చాలా ఒకప్పుడు రచయితలు తమ ఇంటి వాతావరణం వాళ్ళకుకూడానే అందరూ చదవదగిన కథాసాహిత్యం సృష్టించారు ఈనాడు జీవితం విస్తరించుకున్నది ఈనాటి పతితలు జీవితం అన్ని పొరలను గురించీ తెలుసుకోగోరుతారు ఈనాటి కథాసాహిత్యం జీవిత సంతతినీ ప్రతిబింబించాలి

కాని ఆటాటి ధోరణి అంతేగా కనిపించటంలేదు యువరచయితలు తమకు పరిచయం ఉన్న జీవితాన్ని వదిలేసి తమకు ముందుకాలం రాసిన కథలలో తమను ఆకర్షించిన వాటిని రచిస్తున్నారు ఈ ధోరణిని ఏమాత్రమూ ప్రోత్సహించరాదు రచయిత అయినవాడు చదవదగినదే అయితే రచించటం పెళ్ళిపీటల వద్దకర్మాంతాలలో, ప్రణయకాండలో, కృతజ్ఞతాలలో, పాడినపాటలే పాడుతున్నారు

ఎండలు నిగిడి కాచేవోటు తెలిసీ తెలియని శాలంసీసంవురికి కరుగుతున్న వేడిపట్టుకు కర్చు ప్రయాణిస్తాయేమోగాని, కాళ్ళు సమ్మెచేస్తాయి శరీరశక్తు పరిశ్రమలను మేపేవోటు మనుబక్తి రచయితలకుసూడా ఊపిరాడకుండా

ఈ మితిలోనైనా వాస్తవవాద (మిగతా 6 వ పేజీలో)